డివిజన్లను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే 'బండారి శంకుస్థాపన

రామంతాపూర్,మార్చి 14: నియోజకవర్గంలోని డివిజన్లను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశా రు. గురువారం రామంతాపూర్ డివిజన్‌లోమేయిన్ రోడ్డు నుంచి తిరుమల టవర్స్ వరకు రూ.40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఈ నాగమణి, ఏఈ శ్వేత,సూపర్‌వైజర్ మహేందర్, నాయకులు సంపత్ రావు,సత్యనారాయణ, శంకర్,హరి,కు, కుమార స్వామి,రేవు నర్సిం హ,అల్లాడి నిరంజన్ కామేశ్వ రావు, నగేశ్, సంతోష్‌గుప్తా,నర్సింహరావు,దేవా, నిశాంత్, తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాలనీల అభివృద్ధికి కృషి

మల్లాపూర్: నియోజకవర్గంలోని డివిజన్ల పరిధిలోని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మైదానంలో రూ.23 లక్షలతో నూతనంగా నిర్మించిన షెడ్డును ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా కార్పొరేటర్ దృష్టికి తీసుకొస్తే తాను సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే,కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి కోటి రెడ్డి, కోశాధికారి జి. రాంరెడ్డి, బీఎస్ఆర్ మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు కామేశ్వర్‌రావు, రాజేశ్వర్‌రావు, ఖాన్,శంకర్, జంపాల్‌రెడ్డి, సాయికుమార్, అహ్మద్ గోరి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా చేయాలి

నియోజకవర్గంలో అత్యాధునిక హంగులతో ఆహ్లాదకరంగా ధీమ్ పార్కులు ఏర్పాటు చేయడం వల్ల చిన్నారులకు యువకులకు వృద్ధులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్‌లో ధీమ్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన గురువారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్కులో అభివృద్ధి పనులను వేగంగా చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు శేఖర్, లోకేశ్, శ్రావణి, జలమండలి డీజీఎం. సతీశ్, జీహెచ్ఎంసీ అధికారులు డీఈ రూప, ఏఈ స్రవంతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో పార్కు అభివృద్ధి పనులపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నేడు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

మేడ్చల్, మార్చి 14: మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగనున్నట్టు ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ మం డలం, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై, చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు.

పైపులైన్‌కు మోటార్లు బిగిస్తే చర్యలు

మేడ్చల్,మార్చి 14: తాగునీటి సరఫరా పైపులైన్‌కు మోటార్లు బిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి హెచ్చరించారు. గురువారం వేసవి దృష్ట్యా నీటి కొరత తలెత్తకుండా కమిషనర్, సిబ్బందితో కలిసి వివిధ కాలనీల్లో పర్యటించారు. వెంకట రామయ్య, ఎల్‌బీనగర్, వీకర్ సెక్షన్,టీచర్స్, రాఘవేంద్ర కాలనీలు, గొల్లగడ్డలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సదర్భంగా పైపులైన్‌కు బిగించి ఉన్న 9ఎలక్ట్రిక్ మోటార్లను సీజ్ చేశారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కాప్రా, మార్చి 14: చర్లపల్లి దోభీ ఘాట్‌ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కాప్రా రెవెన్యూ సిబ్బందిజేసీబీతో గురువారం కూల్చివేశారు. దోభీఘాట్ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన కొంతమంది గదులు నిర్మించారని ఫిర్యాదులు రావడంతో ఆర్ఐ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడకు చేరుకొని జేసీబీతో నిర్మాణాలను కూల్చివేశారు.

అక్రమంగా నిర్మించిన గదులను జేసీబీతో కూల్చివేస్తున్న దృశ్యం.

కల్లుగీత సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ కల్లుగీత సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

చర్లపల్లి, మార్చి 14 : చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ కల్లుగీత సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. కుషాయిగూడ కల్లుగీత సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా పనగట్ల రామారాజుగౌడ్, కాసుల సురేశ్‌గౌడ్‌లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యకులుగా బుడంపల్లి వెంకటేశ్ గౌడ్, డైరక్టర్లుగా పంజాల బాబు గౌడ్, లింగాల సత్యనారాయణగౌడ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు రామారాజుగౌడ్, సురేశ్‌గౌడ్‌లు మాట్లాడుతూ కలుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామనిన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రవీందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అంజనేయులుగౌడ్, అశోక్‌గౌడ్, నర్సింహగౌడ్, ముత్యాలు గౌడ్, చైతన్య, యాదయ్య, అంజయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ డివిజన్ లో..

మల్లాపూర్: మీర్‌పేట్ డివిజన్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా దుబ్బాకుల నర్సింగ్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా టి. శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దంతూరి రాజుగౌడ్, డైరెక్టర్లు ఎ. రాజు గౌడ్, బి. రాజుగౌడ్‌ను ఎన్నుకున్నారు.

డైరీని ఆవిష్కరించిన మంత్రి

రామంతాపూర్,మార్చి 14:ట్రాన్స్‌పోర్టు టెక్నికల్ డిపార్టుమెంట్ అసోసియేషన్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 డైరీని రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మార్గం రవీందర్, ఉపాధ్యక్షులు కొండయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ క్లాస్ రూంలు ప్రారంభం

మేడ్చల్, మార్చి 14 : పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల సంస్థ సింజీన్ ఇంటర్నేషనల్ కంపెనీ, బయోకాన్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో శామీర్‌పేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం స్మార్ట్ క్లాస్ రూంలను ప్రారంభించారు. కార్యక్రమంలో సింజీన్ సైట్ హెడ్ ఈడె ప్రసాద్, ప్రతినిధులు, టీచర్లు పాల్గొన్నారు.

పాదచారులు స్కైవాక్‌ను వినియోగించుకోవాలి

ఉప్పల్, మార్చి 14 : ఉప్పల్ రింగ్‌రోడ్డులో రోడ్డును దాటే పాదచారులు స్కైవాక్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ట్రాఫిక్ సీఐ ఈ.వెంకట్‌రెడ్డి సూచించారు. ఉప్పల్ రింగ్‌రోడ్డులో గురువారం ప్రయాణికులకుఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధాన రోడ్డు క్రాస్ చేయకుండా రోడ్డు ప్రాంతంలో డివైడర్లను ఏర్పాటు చేశారు. ఈ పనులను ఆయన పరిశీలించారు. పాదచారులకు అవగాహన కల్పించేందుకు హెచ్ఎండీఏ, మెట్రోరైల్ అధికారులు సహకరించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

డివైడర్లు ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ట్రాఫిక్ సీఐ వెంకట్‌రెడ్డి

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిణీ చేస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి

పీర్జాదిగూడ, మార్చి 14: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి మేడిపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరతిలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ అనంతరెడ్డి, సుభాష్‌నాయక్, రవీందర్,పాఠశాల హెచ్ఎం సత్యప్రసాద్, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

బడుల్లో వసతులను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటాం..

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 14: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వ సూచనలు పాటిస్తామని కలెక్టర్ గౌతమ్ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య, డీఈవో విజయకుమారి, సీపీవో మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాఠశాలల్లో సదుపాయాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటామని సీఎస్‌కు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడి, సూచనలు చేశారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య

వైకుంఠధామాల్లో వసతులు కల్పిస్తాం..

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 14: వైకుంఠధామాల్లో వసతులు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో రూ.15 లక్షలతో హిందు వైకుంఠధామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు గురువారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్,కౌన్సిలర్లు సరిత, కళావతి, నాగేశ్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు అశోక్‌గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తా..

ఘట్‌కేసర్,మార్చి14: ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు ప్రభుత్వ భవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు పోచారం చైర్మన్ బి.కొండల్ రెడ్డి అన్నారు. 3వ వార్డు యంనంపేట్ వీకర్ సెక్షన్ కాలనీలో మున్సిపాలిటీ నిధులు రూ.35లక్షలతో నిర్మించిన కమ్యూనిటీహాల్ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు కృషిచేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రెడ్డ్యానాయక్,కమిషనర్ వేమన రెడ్డె, స్థానిక కౌన్సిలర్ రాజశేఖర్,బీఆర్ఎస్ నాయకులు,అధికారులు,స్థానికులు పాల్గొన్నారు.అనంతరం చైర్మన్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతాం..

జవహర్‌నగర్, మార్చి 14: జవహర్‌నగర్‌ను సుందరమైన నగరంలా తీర్చిదిద్దుతామని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం కార్పొరేషన్‌లోని 28వ డివిజన్‌లో కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ నిహారికగౌడ్ సమక్షంలో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఎస్‌డీఎఫ్ గ్రాంట్ కింద మంజూరైన రూ. 39లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఈఈ మాధవచారి, ఏఈ రాజశేఖర్, కాలనీవాసులు నరేందర్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం

అమిత్‌కుమార్,నయోమి(ఫైల్)

జవహర్‌నగర్,మార్చి 14: గృహిణి అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం... కార్పొరేషన్ పరిధి అంబేద్కర్‌నగర్‌లో పాలపర్తి ఇస్రాయిల్ భార్య నయోమి, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తెతో కలిసి నివాసముంటున్నాడు. స్థానికంగా మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. భార్యభర్తల మధ్య తరుచు గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఈనెల 11న భార్యభర్తలు పనులు ముగించుకొని రాత్రి నిద్రకు ఉపక్రమించారు. ఇస్రాయెల్ మధ్యలో లేచి చూసేసరికి భార్య నయోమి(38) కనిపించలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్‌లో బాలుడు..

మేడ్చల్: బాలుడు అదృశ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమిత్‌కుమార్(14) 10 రోజుల క్రితం మేడ్చల్‌కు వచ్చి కింది బస్తీలోని తన బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. గురువారం ఇంటి నుంచి బయటికు వెళ్లి..తిరిగి ఇంటికి రాలేదు.ఆచూకీ తెలిస్తే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ 9490617160కు సమాచారం ఇవ్వాలని ఎస్సై మురళీధర్ కోరారు.

జవహర్‌నగర్ అభివృద్ధికి కృషి

జవహర్‌నగర్, మార్చి 14: జవహర్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి మంజూరైన రూ. 39లక్షలనిధుల మంజూరు ఉత్తర్వుల పత్రాలను గురువారం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో వజ్రేశ్‌యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, నాయకులు వెంకటేశ్వర్లు, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు చేస్తున్న భక్తులు

మల్కాజిగిరి, మార్చి 14: శ్రీ మహలక్ష్మి ఆలయం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం అల్వాల్‌లోని శ్రీ మహాలక్ష్మి ఆలయ బ్రహ్మోత్సవాల్లో గణపతి పూజ, పుణ్యావాచనం, లక్ష్మీగణపతి హవనము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్‌రెడ్డి, సుధాకర్, సుబ్రహ్మణ్యం, అర్జున్ రావు, మనోజ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

హుండీ లెక్కింపులో పాల్గొన్న అధికారులు

నేరేడ్‌మెట్, మార్చి 14: ఆనంద్‌బాగ్ చౌరస్తాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి మధుబాబు పర్యవేక్షణలో జరిగింది. మొత్తం 50 రోజుల హుండీ లెక్కింపు ద్వారా రూ. 2,06,984 ఆదాయంతో పాటు బంగారం 85 గ్రాములు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఏ.బి. రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేశ్ సింగ్, రాందాస్ సంతోష్, మాజీ ధర్మకర్తలు ఎం రవీందర్, గణేశ్, ఆలాపన, భక్తులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు

ఘట్‌కేసర్,మార్చి14: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పరిధిలోని ఓయూ కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ల మరమ్మతు పనులను గురువారం ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. నెల రోజులుగా చౌదరిగూడ పరిధిలోని వివిధ కాలనీల్లో తాగునీరు అందకపోవడంతో ఎంపీపీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టారు.పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎంపీపీ అన్నారు.

మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీసుదర్శన్‌రెడ్డి

పోచమ్మ ఆలయానికి విరాళం



ఆలయ ప్రతినిధులకు నగదును అందజేస్తున్న భేతి సుమంత్‌రెడ్డి

రామంతాపూర్,మార్చి 14 : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రాంరెడ్డినగర్ పోచమ్మ ఆలయానికి మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, తనయుడు భేతి సుమంత్‌రెడ్డి గురువారం రూ.68400 నగదును ఆలయ ప్రతినిధులకు అందజేశారు. గతంలో ఆలయ ప్రతినిధులుకు ఇచ్చిన హామీ మేరకు విరాళం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు నాగరాజుయాదవ్,శివ,సత్యనారాయణ,శాంతికుమార్,మల్లేశ్, మహేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఇందిరానగర్‌లో కేక్ కట్ చేస్తున్న మహిళలు

మల్కాజిగిరి, మార్చి 14: మహిళలు ఆర్థికంగా ఎదగాలని జీహెచ్ ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మదన్మోహన్ సూచించారు. గురువారం ఇందిరానగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మదన్మోహన్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య సంఘం మహిళలకు ప్రభుత్వం చిన్న వ్యాపారం చేసుకునే వారికి విశ్వకర్మ యోజన పథకంలో ఆర్పీల ద్వారా సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఓ ప్రవీణ్, బ్యాంక్ మేనేజర్ జీ రంగారెడ్డి, సురేష్, స్వరూప, సునీత, మాధవి, భాగ్య, బాలమణి, రత్న, ఉమా, పల్లివి, శైలజ పాల్గొన్నారు.

అహంకారంతోనే.. సీఎం ఇష్టవచ్చినట్లు మాటలు

రామంతాపూర్, మార్చి 14: అధికారం ఉందనే అహంకారంతోనే సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టవచ్చినట్లు మాట్లాడుతున్నారని మల్కాజిగిరి ఎంపీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం హబ్సిగూడ డివిజన్ లోని వెంకట్‌రెడ్డి నగర్‌లో నిర్వహించిన సభకు ఆయన హాజరై ప్రసగించారు. కరోనా సమయంలో దేశ ప్రజలకు ధైర్యాన్ని నింపిన నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మల్కాజిగిరికి నాకు ఏం సంబంధం అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని నేనుపొత్తుల సద్దిన్నారు. కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులే మోదీకి ఓటు వేస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ 12 స్థానాలు గెలుస్తుందన్నారు. అంతకుముందు స్థానికులు ఈటలకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చేతనహరీశ్, శ్రీవాణి వెంకట్‌రావు, పద్మ, సాయికిరణ్‌వెంకన్న గౌడ్, వెంకట్ రెడ్డి, శ్రీలత,రమేశ్, నగేశ్‌గుప్తా, వెంకట్‌రెడ్డి,మహిళలు ఉన్నారు.

శ్వేత కుటుంబానికి ఈటల పరామర్శ

చర్లపల్లి: ఇటీవల ఆస్ట్రేలియాలో భర్త చేతి లో హత్యకు గురైన శ్వేత తల్లిదండ్రులు బాల్‌శెట్టి, మాధవి, కుటుంబ సభ్యులను మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, నాయకులు మోహన్ రెడ్డి, రమేశ్‌యాదవ్, శరత్‌చంద్రా, సీతరామిరెడ్డి, విద్యసాగర్ తదితరులు పరామర్శించారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు

భూదేవినగర్‌లో బాల్య వివాహాలు ప్రోత్సహించమని ప్రతిజ్ఞ చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి, మార్చి 14: బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా కిశోర్ సూచించారు. గురువారం భూదేవినగర్‌లో ఆశ్రిత, కైలాష్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా' ప్రచారంలో భాగంగా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ఐనా రమేశ్ అనిల్‌కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతక్రమంలో పనులు చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 14 : కాలనీలు, బస్తీల్లో అభివృద్ధి పనులు ప్రాధాన్యతక్రమంలో చేయాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం వసంతనగర్ కాలనీ రోడ్డు నెం.4లో సమస్యలను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ ఆనంద్, ఏఈ సాయిప్రసాద్, వసంతనగర్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, డైరెక్టర్లు రజని, ప్రసాద్, దీన్‌దయాల్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE CUM FAMILY COURT; AT: KUSHAIGUDA
AS. No. 56 OF 2023

Between:
Parimi Lakshmi Kanthamani and others .... Appellants
AND
The Tahsildar, Uppal Mandal, Medchal-Malkajgiri District and another ... Respondents

To,
All Concerned

Whereas the Appellants herein above have filed the above Appeal against the order passed by the Hon'ble Prl. Junior Civil Judge, at L.B Nagar in O.S. No.57 of 2023. Anyone having any objection has to appear either in person or through pleader with defence if any on **02.04.2024 at 10:30 am** on the above said date before the Hon'ble Court, failing which the